# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.31-05-2017.**

## <u>పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు</u>

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధితో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.31.05.2017న పదవీవిరమణ చేసిన నలుగురు పోలీస్ అధికారుల/ సిబ్బందికి వీడ్కోళ్ళ అభినందన సభ ది.31-05-2017న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేస్తున్న ఇద్దరు ఏ.ఎస్.ఐలు, ఒక కానిస్టేబుల్ మరియు దోబిలకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ సన్మానించి, వారికి పెంక్షన్ బెనిఫిట్స్ అందజేయడం జరిగింది.

**<u>పదవీ విరమణ పొందిన వారి వివరాలు :</u>**

(1) శ్రీ యన్.వి.శేషాచార్యులు గారు, ఏ.ఎస్.ఐ 636, తోట్లవల్లూరు, విజయవాడ సిటీ.
(2) శ్రీ పి.ఆర్.కే. ప్రసాద్ గారు, ఏ.ఎస్.ఐ.686, యస్.ఆర్.పేట, విజయవాడ సిటీ.
(3) శ్రీ ఎ.వెంకటేశ్వర్లు గారు, పి.సి.1566, సి.సి.యస్, విజయవాడ సిటీ.
(4) శ్రీమతి కే.వరలక్ష్మి గారు, దోబి 1846, హెడ్క్వాటర్స్, విజయవాడ సిటీ.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీ జి.వి.జి. అశోక్‌కుమార్ ఐ.పి.ఎస్., ఎ.ఒ. శ్రీ రాజాభాస్కర్ గారు, విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు సోమయ్య, మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవీవిరమణ చేసిన నలుగురు పోలీస్ అధికారుల/సిబ్బందిని మరియు వారి కుటుంబ సభ్యులను పోలీసు వాహనములలో వారి ఇంటివరకు దింపడం జరిగింది.

-- xx --